క్లుప్తంగా

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చౌటుప్పల్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మహా సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. 60ఏళ్ల దాటిన కార్మికులకు పింఛన్ ఇవ్వాలన్నారు. ప్రమాద బీమాను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించొద్దన్నారు. కార్మిక సంఘం నాయకుడు కలకుంట్ల శివ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు, నాయకులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, రాములు, శ్రీరాములు, నర్సింహ, రమేష్, యాదగిరి, ఈశ్వర్, ఎల్లయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ కమిటీ ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని శ్రీకంఠమహేశ్వర స్వామి దేవాలయం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకునారు. అధ్యక్షుడిగా పాలకూర్ల యాదయ్య(సూర్య), ప్రధాన కార్యదర్శిగా కొండ శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా బద్దం బాలరాజు, చెదురుపెల్లి బాలరాజు, కోశాధికారిగా మొగుదాల ప్రదీప్, సహాయ కార్యదర్శులుగా పల్లె అనంద్, పందుల కార్తీక్, కమిటీ సభ్యులుగా నరిసింహ, వెంకటేష్, నరేష్, శ్యామ్, సత్యనారాయణ ఎన్నికయ్యారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు కూరెళ్ల నర్సింహ మాతృమూర్తి ఎల్లమ్మ ఇటీవల మృతి చెందారు. శుక్రవారం మృతురాలి కుటుంబాన్ని మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహ రెడ్డి పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, జంగ శ్రీను, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్లు కె.యాకూబ్‌రెడ్డి, మహేంద్రనాథ్, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి గజ్జి మల్లేష్, ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్ దాసరి తిరుమలేష్, నాయకులు వీర పెద్దులు, గంగులు, నకిరేకంటి శ్రీను, నాగ రాజు, పరమేష్, జంగ శివ, కడియం స్వామి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకంటి మహేష్‌కు నివాళి

మోత్కూరు : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన నకిరేకంటి మహేష్‌కు మండల ఫొటో, వీడియోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చీమల వీరస్వామి, మాజీ అధ్యక్షులు గుండు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి పెండెం మహేష్, పుల్కరం వేణు, చేపూరి అనిల్, గొడిశాల రమేష్, జిక్కి, సాయిని వెంకన్న, బుర్ర అరవింద్, బూడిద మహేష్, ప్రవీణ్, రాజశేఖర్, మచ్చగిరి, శేఖరాచారి, భాస్కర్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం

ఆత్మకూరు(ఎం) : రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న కల్వర్టులను పూర్తి చేయాలన్నారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటాను కేంద్ర ప్రభుత్వం తగ్గించడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరిపడా యూరియాను తీసుకరావడంతో బీజేపీ ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 8న ప్రజా సమస్యలపై తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాలను విజయవంతం చేయాలన్నారు. జక్క దయాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చేడె చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సహాయ కార్యదర్శి ఎండీ నయీం, మహిళా సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రం రాజమణి, యాస బుచ్చిరెడ్డి, కల్వాల నర్సయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

యూరియా కొరత లేకుండా చూడాలి

బీబీనగర్:యూరియా కొరత లేకుండా చూడాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం పీఏసీఎస్ ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, శ్రీనివాస్, సతీష్, హరికృష్ణ, బాలు, మహేష్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

వలిగొండ : మండలంలోని గోపరాజుపల్లికి చెందిన ఊదరి దశరథ కు మంజూరైన రూ.2 లక్షల 25 వేల ఎల్ఓసీని ఆదివారం బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో గరిసె రవి, పల్సం సతీష్ గౌడ్, సలిగంజి బిక్షపతి,పాలకూర్ల మల్లేశం , పులగూర్ల లింగారెడ్డి ,కోమటిరెడ్డి మల్లారెడ్డి పుల్లగూర్ల నర్సిరెడ్డి, సలిగంజి రామ్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామానికి చెందిన బుషిపాక యాదగిరికి మంజూరైన రూ.4 లక్షల ఎల్ఓసీ చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే మందుల సామేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ఒడికి బొజ్జ గణపయ్య

భువనగిరి జిల్లావ్యాప్తంగా వినాయక నిమజ్జన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. రంగు రంగుల కాగితాలు, పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించిన వాహనాల్లో వినాయక విగ్రహాల శోభాయాత్రలు కనులపండువగా సాగాయి. దారి పొడవునా భజనలు, బ్యాండు చప్పుళ్లు, నృత్యాలు కోలాటాల ప్రదర్శన చేసుకుంటూ.. జై గణేశా..జై జై గణేశా.. గణపతి బొప్ప మోరియా అంటూ భక్తులు బొజ్జ గణపయ్యకు ఘనంగా వీడ్కోలు పలికారు.

, – సాక్షి, నెట్‌వర్క్



ఆలేరు : గోధుమకుంట చెరువులో గంగమ్మ ఒడికి చేరుతున్న గణపయ్య



భువనగిరి : గణేశ్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



భువనగిరి : గణేశ్ శోభాయాత్రలో డప్పు కళాకారుల ప్రదర్శన



వలిగొండ : నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి



ఆలేరు : గంధమల్ల చెరువు వద్ద మట్టి గణపతికి పూజలు చేస్తున్న భక్తులు



యాదగిరిగుట్ట : అంగడీ బజార్‌లో వినాయక శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు





చౌటుప్పల్ : విద్యానగర్ కాలనీలో గణపతి పూజలో పాల్గొన్న మహిళా భక్తులు, లడ్డూ అందజేస్తున్న నిర్వాహకులు



బొమ్మలరామారం :చీకటిమామిడిలో గణేశ్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



రామన్నపేట : పూజలు చేస్తున్న మహిళలు



వలిగొండ : పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



చౌటుప్పల్ : భరత్‌నగర్‌లో న్యూ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి వద్ద పూజలు చేస్తున్న భక్తులు



మోత్కూరు : క్రేన్ సహాయంతో నిమజ్జనానికి తరలిస్తున్న గణపతి విగ్రహం



యాదగిరిగుట్ట : వినాయక నిమజ్జనంలో పాల్గొన్న తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్

రూ. 40,500 ధర పలికిన గణపతి లడ్డూ



లడ్డూ అందజేస్తున్న నిర్వాహకులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో బాబుజగ్జీవన్ రామ్ యూత్ అసోసియోషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి లడ్డూకు శుక్రవారం వేలం పాట నిర్వహించారు. పీర్జాదిగూడ కార్పొరేటర్ నేరెళ్లపల్లి మధుసూదన్‌రెడ్డి రూ. 40,500లకు లడ్డూను దక్కించుకున్నారు.

మహా గణపతి హోమం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో యువజన జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మహాగణపతి హోమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కర్నాటి రవీందర్, గుండు మధు, నాయకులు భోగ కిరణ్‌కుమార్, గుండు సూర్యనారాయణ, భోగ మధు, గంజి రాజు, సబ్బని అశోక్, వలందాస్ అమరేందర్, మహేందర్, శ్రీశ్రీ, వివేక్, రాము తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు ఇవ్వాలి

అడ్డగూడూరు : దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో అడ్డగూడూరు, మోత్కూరు మండలాలకు చెందిన పలువురు దళితబంధు లబ్ధిదారులు రోడ్డుపై అర్ధనగ్న ప్రదర్శనతో ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు బాలెంల నరేందర్, శివాజీ, ఆంజనేయులు, జక్కుల గిరి, కడియం నాగయ్య, శ్రీనివాస్, మహేందర్, భరంత్ , లక్ష్మణ్,మధు, రాజు, వెంకన్న, విజయ్, మహేష్ , మంహేదర్, పరమేష్, నరేందర్, సైదులు, సోమన్న పాల్గొన్నారు.

గణేష్‌కు సేవా అవార్డు



బత్తుల గణేష్

రామన్నపేట : మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన బత్తుల గణేష్‌కు జీవన జాగృతి సేవా సంస్థ ఆధ్వర్యంలో అందజేత మహాత్మాగాంధీ జాతీయ సేవా అవార్డుకు ఎంపికయ్యారు. ఆర్టీఐ ఫోరం ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహించినందుకుగాను అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 25న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అవార్డును అందుకోనున్నట్లు పేర్కొన్నారు.

యూరియా కొరత బీజేపీ కుట్రే : ఎమ్మెల్యే సామేలు



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే మందుల సామేలు

మోత్కూరు : బీజేపీ కుట్రతోనే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం మోత్కూరులో అతిథి గృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కావాలనే రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటాను సక్రమంగా విడుదల చేయట్లేదని విమర్శించారు. ప్రభుత్వంపై రైతులకు పెరుగుతున్న ఆదరణను బీజేపీ, బీఆర్ఎస్‌లు ఓర్వలేక పోతున్నాయని అన్నారు. అంతకు ముందు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన యాదవ సంఘం అధ్యక్షుడు ఎలుగు యాదయ్యతో పాటు నేరటి యాదయ్య, నేరటి లింగమల్లు, నేరటి వెంకటేష్, మామిడి సత్యనారాయణ, ఎలుగు సోమయ్య, ఓర్సు చంద్రయ్య, తెప్పాల ఆరోగ్యం, తెప్పాల భాస్కర్, ముక్కెర్ల వెంకన్న, ముక్కెర్ల చంద్రయ్య, ఓర్సు యాదగిరి, మాతంగి నర్సయ్యల కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్ర మంలో ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మందుల సురేష్, వల్లపు సమ్మయ్య మాజీ ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, దొంతోజు జ్ఞానేశ్వర్, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవం



ఆత్మకూరు(ఎం) : రిటైర్డ్ హెచ్ఎంలను సన్మానిస్తున్న నాయకులు



బీబీనగర్ : ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్న బీసీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియోషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. రిటైర్డ్ హెచ్ఎంలు యాస పద్మారెడ్డి, రచ్చ శంకర్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియోషన్ పూర్ణచందర్‌రాజు, జక్కుల ప్రభాకర్, సుల్తాన్ పురుషోత్తం, నర్సయ్య, శంకరయ్య, నర్సయ్య, రామలింగయ్య పాల్గొన్నారు.

బీబీనగర్ : మండల కేంద్రంలోని గురుకుల బీసీ, ఎస్సీ పాఠశాలల్లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి నివాళులర్పించారు.

సదస్సును జయప్రదం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : వీర తెలంగాణ సాయుధ పోరాటం ప్రజా విజయాలు వాస్తవాలు వక్రీకరణలు అనే అంశంపై ఈ నెల 9న భువనగిరి పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న ప్రజా సదస్సును జయప్రదం చేయా సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో సదస్సుకు సంబంధించి కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ, బోలగాని జయరాములు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

మోత్కూరు : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలని సీపీఎం మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజు బకాయిలు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. ఆయన వెంట సీపీఎం నాయకులు దడిపల్లి ప్రభాకర్, కురుమేటి యాదయ్య, పసునూరి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం



రామన్నపేట: పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని జూలూరులో ప్రవాస్ కార్యక్రమంలో భాగంగా కులవృత్తులు, చిరువ్యాపారులకు అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదల సంక్షేమంపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అమలు కానీ హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఎన్నికల హామీలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు నర్సోత్తమరెడ్డి, మండల అధ్యక్షుడు మేకల రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు డబ్బీకార్ సాహేశ్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పల్లెకాడి బస్వయ్య, నోముల గణేశ్, మేకల చొక్కారెడ్డి, గబస్వలింగం, గోదాసు లింగస్వామి, చెరుకు వెంకటేశం, కేసారం కృష్ణారెడ్డి, గొలనుకొండ ప్రభాకర్, మేకల చంద్రవాస్, వెంకటస్వామి పాల్గొన్నారు.

పీఎం చిత్రపటానికి పాలాభిషేకం

తుర్కపల్లి : జీఎస్టీ స్లాబులు తగ్గించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, చాంద్‌పాషా, బానోత్ శంకర్, మేకల పాండు, చెల్మయ్య, దొంకని రాజు, నర్సింహులు, కృష్ణ, మల్లేశం, శ్రీకాంత్, మోహన్ నాయక్ పాల్గొన్నారు.

గుండాల : నిత్యావసర సరుకులపై జీఎస్టీ తగ్గించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం పీఎం నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు విజయ్‌రెడ్డి, కప్పరినాగిరెడ్డి, వివాకర్ రెడ్డి, సురేష్, మదన్‌మోహన్‌రెడ్డి, ఆవుల సాయి తేజ, వెంకటస్వామి పాల్గొన్నారు.

రామన్నపేట : కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబులను తగ్గించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం పీఎం నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య, పార్టీ మండల అధ్యక్షుడు బండ మధుకర్‌రెడ్డి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు వనం అంజయ్య, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, జంగిలి సత్యనారాయణ, బట్టె రమేష్, రేపాక లింగస్వామి, గోపగోని ధర్మరాజు, బెల్లి లింగస్వామి, ముగ్గు నర్సింహ, ఏనూతుల సురేష్, సుధీర్ పాల్గొన్నారు.

బీబీనగర్: కేంద్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని పలువురు బీజేపీ నాయకులు అన్నారు. ప్రవాజ్ యోజన కార్యక్రమంలో భాగంగా గురవారం రాత్రి గుర్రాలదండి, ముగ్దుంపల్లి, గూడూరు, జైనపల్లి గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి, ప్రభాకర్, శ్రీ కాంత్, సదానందంగౌడ్, గణేష్, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు



సీహెచ్ రంగరాజన్‌ను సన్మానిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులను కలెక్టర్ హనుమంతరావు, ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డిలు శాలువాలు కప్పి, మెమోంటోలు అందజేసి సత్కరించారు.

– సాక్షి నెట్‌వర్క్



చందా రమేష్, ఎంఈఓ



రాములు, జీహెచ్ఎం, మల్లాపురం



గౌసుద్దీన్



శ్రీనివాస్‌రెడ్డి, జీహెచ్ఎం,సంగెం



సీహెచ్ నర్సింహులు జీహెచ్ఎస్, భువనగిరి



రమేష్, ఎస్ఏ ఫిజిక్స్ జెడ్పీ హెచ్ఎస్ బీఎన్ తిమ్మాపురం



రమేష్, ఎస్ఏ ఇంగ్లీష్, జెడ్పీ హెచ్ఎస్, చల్లూరు



జోజప్ప, ఎస్ఏ ఇంగ్లీష్, జెడ్పీ హెచ్ఎస్ వెల్మజాల



ముక్కెర్ల యాదయ్య, ఎస్ఏ గణితం, జెడ్పీహెచ్ఎస్ గూడూరు



ఎండీ జమీలాబేగం, ఎస్ఏ గణితం, చిన్నకొండూరు




నిర్మల, ఎస్ఏ గణితం, జెడ్పీ హెచ్ఎస్, పోచంపల్లి



సీహెచ్ పద్మ, పీపల్‌పహాడ్



సత్యానంద్, ఎస్ఏ, జెడ్పీ హెచ్ఎస్, పాముకుంట



రాజశేఖర్, ఎస్ఏ ఫిజిక్స్, జెడ్పీ హెచ్ఎస్, అనాజీపురం



వెంకటయ్య, ఎస్ఏ గణితం, జెడ్పీ హెచ్ఎస్, మోత్కూర్



ప్రభాకర్, ఎస్ఏ పీడీ, జెడ్పీ హెచ్ఎస్,మాసాయిపేట



శ్రీనివాస్, జీహెచ్ఎం, జెడ్పీ హెచ్ఎస్, తుర్కపల్లి



భాస్కర్, జీహెచ్ఎం, బీచ్‌మహల్

రాంమోహన్‌రావు, ఎస్ఏ ఇంగ్లీష్ జెడ్పీ హెచ్ఎస్, యాదగిరిపల్లి

శ్రీనివాసులు, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ గూడూరు

ఎస్‌కే యాసుపుద్దీన్, ఎస్ఏ హిందీ, జెడ్పీ హెచ్ఎస్, సంగెం

చంద్రశేఖర్, ఎస్ఏ పీడీ, జెడ్పీ హెచ్ఎస్ మాసాయిపేట